- 39 వేల కోట్లతో రక్షణ పరికరాల ఒప్పందం
- ఎల్ నినో ఎఫెక్ట్.. అప్పుడే మండుతున్న ఎండలు
- యూపీలో 12వ తరగతి ప్రశ్నపత్రాలు లీక్
- కేంద్ర ప్రభుత్వ కీలక పదవుల్లో ప్రైవేటు వ్యక్తులు
- 'మహదేవ్' యాప్ కేసులో 580 కోట్లు ఫ్రీజ్

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




వాణిజ్య సిలిండర్ ధర రూ.25 పెంపు › 7


శనివారం SATURDAY 2.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 267 ‖ వెల (Price) రూ.6.50

షష్ఠి

సూర్యోదయం: 6-33, సూర్యాస్తమయం: 6-23. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం
తిథి: షష్ఠి ఉదయం 7-54 వరకు, తదుపరి సప్తమి. నక్షత్రం: విశాఖ పగలు 2-52 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-55 నుంచి రాత్రి 8-36 వరకు.
రాహుకాలం: ఉదయం 9-31 నుంచి ఉదయం 10-59 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-34 నుంచి ఉదయం 7-21 వరకు.
అమృతకాలం: తెల్లవారుజామున 4-59 నుంచి మర్నాడు ఉదయం 6-40 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




శుక్రవారం కాళేశ్వరం పర్యటనలో భాగంగా మేడిగడ్డ బరాజ్ పిల్లర్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గంగుల కమలాకర్ తదితరులు



అన్నారం బరాజ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత, నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు. వేదికపై మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రులు కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే పుట్టా మధు, నీటిపారుదలరంగ నిపుణులు, రిటైర్డ్ ఇంజినీర్లు తదితరులు

# కాంగ్రెస్ సర్కారు అరాచకీయం

మేడిగడ్డకు మరమ్మతు చేయవచ్చని చెప్తున్న నిపుణులు

1.6 కిలోమీటర్ల మేడిగడ్డ బరాజ్‌లో కుంగింది 50 మీటర్లే

## బీఆర్ఎస్‌పై పగ రైతన్నకు దగా

**చెరువుపై అలిగితే.. ఏమవుతుంది? ఊరు ఎండుతుంది!**

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరాన్ని కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం చేస్తే.. ఏం జరుగుతుంది? నష్టం రైతులకు, రాష్ట్రానికి! రాజకీయ ప్రయోజనం కోసం అభాండాలను అడ్డు పెట్టుకోవచ్చుగాక. నాలుగు రాళ్లేసి గత ప్రభుత్వంపై కసి తీర్చుకోవచ్చుగాక. కానీ ఎండుతున్న చేనుకు, అడుగుతున్న రైతుకు సమాధానం చెప్పితీరాలి కదా! నిందలు సరే.. నీళ్లెందుకు ఇవ్వరు?

కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదు. 3 బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌజ్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్! కానీ రేవంత్ సర్కారుకు మేడిగడ్డ ఒక్కటే కనబడుతున్నది. దాన్ని చూపెట్టి కాళేశ్వరం అంతా నిష్ఫలం అన్నట్టుగా మాట్లాడుతున్నది. అన్నింటికీమించి మేడిగడ్డ బరాజ్ అంటే 87 పిల్లర్లు. మూడు పిల్లర్లు దెబ్బతిన్నాయంటూ.. స్థిరంగా, దృఢంగా నిలబడిన మిగతా 84 పిల్లర్లను వరదకు వదిలేస్తున్నది సర్కారు. 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో రిపేరు అవసరమైంది కేవలం 50 మీటర్లకే!

కాళేశ్వరంపై కట్టుకథలను పటాపంచలు చేస్తూ బీఆర్ఎస్ చేపట్టిన 'చలో మేడిగడ్డ' వాస్తవాలను ప్రజలముందు ఉంచింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆయకట్టును ఎండబెడుతున్న రేవంత్ సర్కారు తీరును ఎండగట్టింది. కేటీఆర్ చెప్పినట్టు..

**'విచారణ చేసుకోండి. కక్ష ఉంటే తీర్చుకోండి.. కానీ, సాగుకు నీళ్లివ్వండి. రైతును ఆదుకోండి'**

## కాళేశ్వరంపై దుష్ప్రచారం.. ప్రాజెక్టుపై నీళ్లాపనిందలు

- మేడిగడ్డ ప్రాజెక్టుకు తక్షణమే మరమ్మతు చేయండి
- వెంటనే నీళ్లు నింపి సాగుకోసం విడుదల చేయండి
- నీళ్లు ఎత్తిపోయక లక్షలాది ఎకరాలు ఎండుతున్నయ్
- చిన్న సమస్య ఉంటే మొత్తం బరాజ్‌కు ఏమైంది?
- కాంగ్రెస్ కట్టిన కడెం, గుండ్లవాగు కొట్టుకుపోలేదా?
- సాగర్, శ్రీశైలం లీకేజీలపై మేం రాజకీయం చేశామా?
- ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే మాపై తీర్చుకోండి
- తెలంగాణ రైతాంగంపై మాత్రం పగబట్టొద్దు : కేటీఆర్

- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ చిల్లర రాజకీయం మానాలి
- వర్షాకాలం వచ్చేలోగా మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టాలి
- రాజకీయాలు తర్వాత.. ముందు రైతులకు నీళ్లివ్వండి
- కాంగ్రెస్ సర్కార్ల అవినీతికి ప్రాజెక్టులే కొట్టుకుపోయాయి
- జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చింది కాంగ్రెస్ పాలనే
- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని రేవంత్ అన్నారు
- అందుకే కాళేశ్వరాన్ని దెబ్బ తీయాలని చూస్తున్నరు
- మేడిగడ్డ యాత్రతో సర్కారు మెడలు వంచాం : హరీశ్

**కాళేశ్వరంపై ఖుల్లంఖుల్లా** పవర్ పాయింట్‌లో ప్రాజెక్టు సమగ్ర స్వరూపం › 6



### కాళేశ్వరంతో అద్భుత ఫలితాలు

- కాంగ్రెస్ పార్టీది దివాలాకోరు రాజకీయం
- బీఆర్ఎస్ మాజీ మంత్రి కడియం శ్రీహరి
- మేడిగడ్డపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్



### రాష్ట్రానికి మేడిగడ్డే శరణ్యం

- మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేయాలి
- ప్రభుత్వం చర్చించి చర్యలు తీసుకోవాలి
- నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఎస్ఈ వెంకటేశం

**చలో కాళేశ్వరం**

### ప్రాణహిత సాక్షిగా రేవంత్ సర్కారును ఎండగట్టిన బీఆర్ఎస్

**మరమ్మతుపై తలోమాట!**

మేడిగడ్డకు మరమ్మతులపై ఇప్పుడేమీ చెప్పలేం. సాంకేతిక నిపుణుల నివేదిక తర్వాత ఏం చేయాలో ఆలోచిస్తాం.

- ఫిబ్రవరి 13న మీడియా సమావేశంలో రేవంత్

మేడిగడ్డ బరాజ్‌పై ఎన్‌డీఎస్‌ఏ నెల రోజుల్లో నివేదిక అందిస్తుంది. దాని ఆధారంగా బరాజ్‌కు మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు అందిస్తాం.

- మార్చి 1న మీడియాతో ఇష్టాగోష్ఠిలో ఉత్తమ్



### బెంగళూరు కేఫ్‌లో బాంబ్ బ్లాస్ట్!

- 10 మందికి తీవ్ర గాయాలు
- ఐఈడీ పరికరాల వల్లే ప్రమాదం
- హైదరాబాద్‌లో హై అలర్ట్
- రెండు కోణాల్లో దర్యాప్తు

› 7

### పార్టీకి వెళ్లా.. డ్రగ్స్ తీసుకోలేదు

- పోలీసుల విచారణలో క్రిష్ వివరణ
- హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు
- వైద్య పరీక్షల కోసం నమూనాల సేకరణ

› 3

### నలుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

› 8




## ఉత్తమన్నా.. మేం సచ్చేదాక చూడకండి



ఎండిపోతున్న తమ పంటలను కాపాడాలని, లేనిపక్షంలో ఆత్మహత్యే శరణ్యమని స్పష్టంచేస్తూ శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట పురుగుమందు డబ్బాలతో రైతుల ఆందోళన



నీళ్లందక ఎండిపోయిన తన వరి పొలంలో కాంగ్రెస్ కార్యకర్త రమేశ్‌నాయక్

### నీళ్ల కోసం ఆందోళన

- సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట మూడు మండలాల రైతుల నిరసన
- కాళేశ్వరం చివరి ఆయకట్టుకు నీళ్లివ్వండి
- పురుగుమందుతో రైతు ఆత్మహత్యాయత్నం
- అడ్డుకున్న పోలీసులు.. ఉద్రిక్తత
- నీళ్లందక పంటలు ఎండుతున్నాయని కోటపహాడ్‌లో రైతుల రాస్తారోకో

› 5

### సాగర్ నీళ్లు.. ఏపీకి విడుదల

నాగార్జునసాగర్ కుడి కాల్వకు కేఆర్ఎంబీ, ఎన్ఎస్‌పీ ఆంధ్రా అధికారులు శుక్రవారం నీటిని విడుదల చేశారు. తాగు నీటి అవసరాల కోసం వదులుతున్నట్టు వారు పేర్కొన్నారు. రోజుకు 6 వేల క్యూసెక్కుల చొప్పున 9 రోజులపాటు 3 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్టు తెలిపారు.

- నందికొండ, మార్చి 1

### సాగునీళ్లిచ్చి ఆదుకోండి

- పంటలు పోతున్నయి.. తాగనీకే నీళ్లు లేవు
- మా ఓట్లన్నీ మీకే వేసి గెలిపించుకున్నం
- గద్దెనెక్కినంక మా ధ్యాసే మరిచిండ్రు
- మా మంత్రిగారు నిద్రమత్తులో ఉన్నరు
- ముఖ్యమంత్రి రేవంతైనా స్పందించాలె..
- నీళ్లైనా ఇవ్వండి.. పరిహారమైనా ఇవ్వండి
- ఉత్తమ్ ఇలాకాలో కాంగ్రెస్ కార్యకర్త వీడియో

› 5

### ఎలివేటెడ్ కారిడార్లకు లైన్‌క్లియర్

- రక్షణ భూముల కేటాయింపునకు కేంద్రం ఓకే
- హైదరాబాద్-రామగుండం, నాగ్‌పూర్ హైవేలకు రూట్ క్లియర్
- ఉత్తర తెలంగాణకు విస్తరించనున్న రవాణా సదుపాయాలు
- ఫలించిన గత బీఆర్ఎస్ సర్కారు పోరాటం

› 3



### ఐదు నిమిషాలు ఆలస్యమైనా ఓకే

ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధన సడలింపు › 8

### డ్రైనేజీ పైపులోకి దిగి ముగ్గురు కూలీలు మృతి

- ఒకరిని రక్షించబోయి.. ప్రమాదంలో చిక్కుకొన్న మరో ఇద్దరు
- హైదరాబాద్ జియాగూడలో విషాదం
- అధికారుల నిర్లక్ష్యమంటూ స్థానికుల ఆగ్రహం
- న్యాయం చేయాలని మృతుల కుటుంబాల ఆందోళన

› 8


